PRGI NO: TGTEL/25/A2356
# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం 07-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 247 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# మీ దగ్గర మ్యాజిక్ నంబర్ లేదుగా:

## విజయ్‌తో గవర్నర్..!



తమిళనాడులో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకే అధినేత విజయ్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. అయితే విజయ్ చూపించిన సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి టీవీకేకు ఇంకా తగినంత సంఖ్యాబలం లేదని ఆయన భావిస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ విషయాన్నే ఆయన విజయ్‌తో చర్చించినట్లు.. 118 సభ్యులు సమకూరిన అనంతరమే రావాలని సూచించినట్టు వార్తలు వస్తున్నాయి. తమిళనాడులో అసెంబ్లీ స్థానాల సంఖ్య 234 కాగా.. 108 చోట్ల గెలిచి టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే కావాల్సిన ఎమ్మెల్యేల సంఖ్య 118. కాంగ్రెస్‌కు ఐదు సీట్లతో పాటు విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒకదాన్ని మినహాయిస్తే.. సంఖ్య 112కు పెరిగింది. దీంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి టీవీకేకు మరో ఆరుగురి మద్దతు కావాల్సి ఉంది. విజయ్ బృందంలోకి ఇంకా ఎవరెవరు వస్తారనే దానిపై స్పష్టత లేదు. పేజి 2లో ▶

## సంయమనం కాదు.. సమరమే:

### 'సిందూర్' చూపిన నయా భారత్..!




## తితిదే పాలక మండలి సమావేశం..

### 82 అంశాలపై చర్చ



తిరుమల: ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తితిదే పాలక మండలి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో 82 అంశాలపై చర్చించారు. తిరుమలలోని ఆళ్వార్ కూడలి నుంచి బాలగంగమ్మ కూడలి వరకు శౌచాలయాల నిర్మాణాలకు రూ.4.54 కోట్ల నిధుల మంజూరు.. పేజి 2లో ▶

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు..

### రూ.1.26 కోట్లు, 3 కార్లు స్వాధీనం







## శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

### శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్



శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్యారియర్ ఏసీ తయారీ కేంద్రం భారతదేశంలోని తమ ఉత్పత్తుల్లో 80 శాతం శ్రీసిటీలో నుంచి సరఫరా చేయబోతోందని తెలిపారు. కుటుంబంలో తల్లి ప్రేమ ముందు.. ఓ తండ్రి చేసే త్యాగాలు పిల్లల కంటికి తెలియదన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి చేసిన కృషిని కొందరు సరిగ్గా అర్థం చేసుకోరని.. అయినా కూడా ఆయన అనుకున్నది సాధిస్తారని చెప్పుకొచ్చారు. పారిశ్రామికవేత్తలకు ఏ రకమైన సేవలైనా ఒక్క వాట్సాప్ మేసేజ్‌తో చేయటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. పేజి 2లో ▶

## రైతుల్లో అయోమయం

### కలిగించేలా ప్రతిపక్షాల

### తప్పుడు ప్రచారం: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లపై రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు, దిగుబడిపై భారత రాష్ట్ర సమితి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. పేజి 2లో ▶

## వైద్యుల అనధికారిక సెలవులపై

## ప్రభుత్వం సీరియస్..



అమరావతి: ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వైద్యుల పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో ▶

## కేటీఆర్ బేషరతుగా

## క్షమాపణ చెప్పాలి

ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం పలుకుతాం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



# సంపాదకీయం

## ఫలించిన బెంగాల్ నిరీక్షణ

'నేను రాజీనామా చేయను. నాపై గెలిచింది బీజేపీ కాదు, ఎన్నికల కమిషన్' అని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. బెంగాలీ అస్తిత్వం పేరిట మమత, ఆమె అనుయాయులు ఉధృతంగా నిర్వహించిన ప్రచారం, గ్రామాలపై తృణమూల్‌కు ఉన్న పట్టు మూలంగా టీఎంసీ కొద్దిపాటి మెజారిటీతోనైనా గెలుస్తుందని అనేకమంది ఊహించారు. సగానికిపైగా నియోజకవర్గాల్లో ముస్లిం ఆధిపత్యం ఉన్నందువల్ల ఆమె విజయానికి అవరోధాలు లేవని పలువురు విశ్వసించారు. అయితే వీటన్నింటినీ అధిగమించి పశ్చిమ బెంగాల్‌ను భారతీయ జనతా పార్టీ గెలుచుకున్న తీరు స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత కీలకమైన ఘట్టంగా అభివర్ణించడానికి సందేహించనక్కర్లేదు. 'బెంగాల్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశంతో భారతదేశంలో బానిసత్వం ప్రారంభమైంది. ఇప్పుడా బానిసత్వం పోయి, జాతీయవాదం వెల్లువెత్తింద'ని బీజేపీ నాయకుడు ఒకరు అన్నారు.
నిజానికి బెంగాల్ సామాజిక, చారిత్రక నేపథ్యం, ఆ రాష్ట్రంలో ఉన్న సున్నితమైన మత, సాంస్కృతిక వాతావరణం దృష్ట్యా భారతీయ జనతా పార్టీ ఆ రాష్ట్రంలో ప్రవేశించేందుకు ఇంత కష్టపడనక్కర్లేదు. బెంగాల్ మత రాజకీయాలకు ఎప్పుడూ అతీతం కాదు. 1905లో హిందూ జనాభా ఎక్కువగా ఉన్న బెంగాల్ పశ్చిమ ప్రాంతాలను, ముస్లింలు అధికంగా ఉన్న బెంగాల్ తూర్పు ప్రాంతాలు, అస్సాంను వేరు చేస్తూ బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ కర్జన్ తీసుకున్న నిర్ణయం స్వదేశీ ఉద్యమానికి దారితీసింది. ప్లాసీ యుద్ధంలో బెంగాల్ చివరి నవాబును బ్రిటిష్ వారు ఓడించక ముందు నుంచే హిందూ ముస్లింల మధ్య సామాజిక ఘర్షణలు జరిగాయి. స్వాతంత్ర్యోద్యమంలో బెంగాల్ జాతీయవాదం కీలక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. బెంగాల్ చైతన్యశీలతపై కీలక ప్రభావం చూపిన రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, బంకించంద్ర ఛటర్జీ బెంగాల్‌లో పెల్లుబికిన నూతన జాతీయవాదానికి కారకులయ్యారు. బెంగాల్ యువతే ఎప్పుడో ఒకప్పుడు భారత్‌కు ఆధ్యాత్మిక మహోన్నతిని సాధిస్తుందని వివేకానందుడు విశ్వసించారు. బంకించంద్ర ఛటర్జీ బెంగాల్‌లోని శాక్తేయవాదాన్ని, వైష్ణవ ధర్మాన్ని సమ్మిళితం చేసి, దేశభక్తి భావాలను పురిగొల్పేందుకు ఉపయోగించుకున్నారు. ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా సాధువులు తిరుగుబాటు చేసిన వైనాన్ని ఆయన తన నవల 'ఆనంద్ మఠ్'లో అభివర్ణించారు. స్వదేశీ స్ఫూర్తి బెంగాల్‌లోనే ప్రారంభమై దేశమంతటా విస్తరించిందని, అందుకు కర్జన్ చేపట్టిన విభజనే కారణమని గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన తర్వాత ఒక వ్యాసంలో రాశారు. గాంధీజీ నాయకత్వానికి, కాంగ్రెస్ పనితీరుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది తొలుత బెంగాలీ జాతీయవాదులే. అరబిందోఘోష్, చిత్తరంజన్‌దాస్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరిలో ప్రముఖులు. స్థూలంగా చెప్పాలంటే జాతీయవాదం, హిందూయిజం, ముస్లిం వ్యతిరేకత బెంగాల్ రాజకీయాల్లో అంతర్లీనంగా సాగాయి. 1946లో దేశ విభజన వాతావరణం నెలకొన్న సమయంలో హుసేన్ షహీద్ సుహ్రావర్ది హయాంలో జరిగిన హింసాకాండ, నౌఖాలీ అల్లర్లు చరిత్ర పుటల్లో కల్లోల ఘటనలుగా మిగిలిపోయాయి. కలకత్తాలో హిందువుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించిన హిందూ మహాసభ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశంలో తొలి హిందూవాద పార్టీ జనసంఘ్‌ను స్థాపించారు. ఆయన కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని తీవ్రంగా వ్యతిరేకించారు.

ఎడిటర్ చైతన్య

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

మొదటిపేజీ తరువాయి

**కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్**
**ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్**
**కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తితిదే పాలక మండలి సమావేశం..

మొదటిపేజీ తరువాయి

శ్రీవారి ఆలయ మాడ వీధులు, రహదారులు, కూడళ్లకు 51 మంది భక్తాగ్రేసుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. గోగర్భం డ్యామ్ నుంచి ఫిల్టర్ హౌస్ వరకు రూ.6 కోట్లతో పైపు లైన్లు, రూ.44.2 కోట్లతో ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్‌టెక్స్ సంస్థల నుంచి పట్టు వస్త్రాలు కొనుగోలు చేయాలని నిర్ణయించారు.
అదేవిధంగా తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులోని జీ- స్క్వేర్ సంస్థ తితిదే పేరిట రిజిస్టర్ చేసిన 19.49 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు పాలక మండలి సభ్యులు ఆమోదం తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని శ్రీవారి ఆలయంలో నూతన మండపాల నిర్మాణానికి రూ.36.9 కోట్ల నిధులు మంజూరు చేయనున్నారు.

## వైద్యుల అనధికారిక సెలవులపై ప్రభుత్వం సీరియస్..

మొదటిపేజీ తరువాయి

బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. శాశ్వత ఉద్వాసనకు గురైన 51 మందిలో బోధనాసుపత్రులకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు 8 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 41 మంది, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురు ప్రొఫెసర్లపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.తొలగించిన వారిలో కొందరు ఏడేళ్ల నుంచి, మరికొందరు ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉంటూ సొంత వ్యాపకాలు సాగిస్తున్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్-1964 ప్రకారం ఏడాదికి మించి విధులకు గైర్హాజరైతే రాజీనామా చేసినట్లుగానే పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఉంది. నిబంధనల మేరకు వీరికి ముందస్తుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి తగిన సమయం ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలోపు గైర్హాజరీలో ఉన్న మరో 33 మంది వైద్యులు ఇందులో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఛార్జిమెమోలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా విధుల్లో చేరని పక్షంలో వీరిని కూడా విధుల నుంచి తొలగించనున్నట్లు హెచ్చరించారు. ప్రభుత్వ హెచ్చరికలతో ఇప్పటికే 11 మంది వైద్యులు తిరిగి విధుల్లో చేరారు.

## రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ, లోక్‌సభ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఆ పార్టీ నేతలకు కనువిప్పు కలగడం లేదని ఉత్తమ్ విమర్శించారు. తెలంగాణలో దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి, కొనుగోళ్లు జరిగాయని మంత్రి చెప్పారు. ఈ రబీ సీజన్‌లో 67 లక్షల ఎకరాల్లో... 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వచ్చిందన్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా... 8,575 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.2,310 కోట్లు చెల్లించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు రూ.21 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేందుకు 6,200 వాహనాల ఏర్పాటు చేశామన్నారు.

## కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

'ఎన్నికల్లో ఓటమి నైరాశ్యం, కుటుంబ కలహాలతో భారాసను నడపలేక ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సతమతమవుతున్నారు. మా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టడం వల్ల గొప్పనాయకుడిని అవుతానని అనుకుంటున్నారు. కేటీఆర్ తన వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా.' అని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'రైతుల ఆత్మహత్యలను నిర్లక్ష్యం చేసిన వారు, ప్రభుత్వానికి సూచనలు ఇవ్వలేని వారు చేసే విమర్శలను ఖండిస్తున్నాం. మల్లన్నసాగర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నిర్వాసితులైన కర్షకులకు నాడు బేడీలు వేయించి, దాడులు చేయించి.. నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లపై రోజూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రులు, జిల్లా అధికారులు సమీక్షిస్తున్నారు. అన్నదాతలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నారు. రాష్ట్రంలో పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఇన్‌ఛార్జి మంత్రిగా స్వాగతం పలుకుతా. కేంద్రం నుంచి రాష్ట్రానికి కావలసిన నిధుల గురించి కోరుతాం. కాళేశ్వరం ప్రాజెక్టులో భారాస నేతలు అవినీతికి పాల్పడ్డారని గతంలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఆరోపణ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయంపై సీబీఐతో విచారణ చేయించాలని శాసనసభ ద్వారా తీర్మానించింది. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకే సీబీఐ విచారణకు కేంద్రం ఆదేశించడం లేదు. నిజం నిగ్గు తేల్చాలి. దోషి కేసీఆర్ అయితే శిక్షించాలి. ఎలాంటి చర్యలు తీసుకోకుండా భారాస, భాజపా కలసి మాపై ఎందుకు దాడికి దిగుతున్నారు?' అని మంత్రి అన్నారు. సమావేశంలో పురపాలిక, విపణి, సహకార సంఘాల ఛైర్మన్లు దండి లక్ష్మి, తిరుపతిరెడ్డి, బొలిశెట్టి శివయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కేడం లింగమూర్తి పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు.. రూ.1.26 కోట్లు, 3 కార్లు స్వాధీనం

మొదటిపేజీ తరువాయి

పుట్టపర్తి పట్టణం: జాతీయ రహదారులపై భారీ నగదుతో కార్లలో వెళ్తున్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని కిడ్నాప్, దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.26 కోట్ల నగదు, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ బుధవారం విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. గతేడాది డిసెంబర్ 3న కియా పోలీస్‌స్టేషన్ పరిధిలో 44వ జాతీయ రహదారిపై వాహనాన్ని అడ్డగించి ఇద్దరిని కిడ్నాప్ చేసిన దొంగలు వారి నుంచి రూ.2.8 కోట్లు దోచుకున్నారు. తర్వాత వారిని వేర్వేరు ప్రాంతాల్లో వదిలి వెళ్లారు. ఫిబ్రవరి 21న మామిళ్లపల్లి వద్ద రూ.3 కోట్ల నగదుతో వెళుతున్న వాహనాన్ని అడ్డగించి ఇదే తరహాలో దోపిడీకి పాల్పడ్డారు. ఈ కేసులను ఎస్పీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని దర్యాప్తు కోసం 10 బృందాలను ఏర్పాటు చేసి ముఠా సభ్యులను పట్టుకున్నారు.

**అప్పులు తీర్చేందుకు దొంగలుగా..**

ముఠా సభ్యులు పోలీసులకు దొరక్కుండా నకిలీ రిజిస్ట్రేషన్ల కార్లను, సిమ్‌లను ఉపయోగించారు. టోల్‌గేట్ల వద్ద కూడా ఫాస్టాగ్ ట్రాకింగ్ ద్వారా కాకుండా నగదు రూపంలోనే చెల్లింపులు చేశారు. పోలీసులు కర్నూలు, మదనపల్లె, బెంగళూరు, సేలం మధ్య టోల్‌ప్లాజాల్లోని సీసీ ఫుటేజీలను పరిశీలించారు.

## మీ దగ్గర మ్యాజిక్ నంబర్ లేదుగా:

మొదటిపేజీ తరువాయి

**మద్దతిచ్చేది లేదన్న ఆ పార్టీలు..**

విజయ్ టీవీకే పార్టీకి తాము మద్దతివ్వబోమని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్), లెఫ్ట్ పార్టీలు తేల్చి చెప్పాయి. తాము డీఎంకే కూటమిలోనే ఉంటామని పేర్కొన్నాయి. మరోవైపు డీఎంకే మిత్రపక్షమైన వీసీకే.. టీవీకే పార్టీకి మద్దతిచ్చే విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదు. తమిళనాడులో సీపీఐకి 2, సీపీఎంకి 2, ఐయూఎంఎల్‌కు 2, వీసీకేకు 2 సీట్లు ఉన్నాయి.

## సంయమనం కాదు.. సమరమే:

మొదటిపేజీ తరువాయి

2025, మే 6-7 అర్ధరాత్రి.. శత్రుదేశానికి వెన్నులో వణుకు తెప్పించే తేదీ ఇది. యావత్ భారతావని సగర్వంతో ఉప్పొంగిన రోజు అది. ఈ రోజునే పాకిస్థాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో విరుచుకుపడింది. కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు, వారి తండాలను క్షిపణులతో తుదముట్టించింది. ఈ దాడితో భారత సైనిక సామర్థ్యం ఏంటో ప్రపంచానికి చాటిచెప్పడం మాత్రమే కాదు.. దేశ భద్రత విషయంలో మన నియమాలను పునర్నిర్వచించుకున్నామని, పరిమితులు/హద్దులు మార్చుకున్నామనే శత్రువుకు గట్టి సందేశమిచ్చినట్లయ్యింది..!

**88 గంటలు భయపెట్టి..**

2025 ఏప్రిల్ 22న పహల్గాంలోని పర్యాటక ప్రాంతంపై విరుచుకుపడిన ముష్కరులు 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. ఈ దాడి వెనుక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న ఉగ్రముఠాల హస్తం ఉందని నిర్ధరించుకున్న భారత సైన్యం.. సమయం చూసి దాయాదిపై నిప్పులు కురిపించింది. మే 6-7 తేదీ అర్ధరాత్రి పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు జరిపింది. పాక్, పీఓకేలోని 9 కీలక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బాంబులు ప్రయోగించింది. జైషే మహ్మద్, లష్కరే తయ్యిబాకు చెందిన కీలక స్థావరాలను మట్టికరిపించి భారీ విజయం సాధించింది.
ఈ ఘటనతో దాయాది ఉలిక్కిపడింది. ఆ తర్వాత ప్రతిదాడులకు పాల్పడింది. వాటిని మన సైన్యం సమర్థంగా తిప్పికొట్టడమే గాక.. పాక్‌కు చెందిన కీలక వైమానిక స్థావరాలపైనా కోలుకోలేని దెబ్బకొట్టింది. దాదాపు 88 గంటల భీకర ఆపరేషన్‌తో శత్రుదేశం కాళ్లబేరానికి రాకతప్పలేదు. దీంతో మే 10వ తేదీ సాయంత్రం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో 'ఆపరేషన్ సిందూర్' నిలిచింది.
సంయమనం కాదు.. సమరమే..
ఉగ్రవాదంపై పోరాటం విషయంలో భారత్ తమ హద్దులను పునర్నిర్వచించుకున్నట్లయ్యింది. వ్యూహాత్మక సంయమనం కాదు.. అవసరమైతే సమరమే అని మన దేశం చాటిచెప్పింది. ప్రత్యర్థి అణు బెదిరింపులను తిప్పికొట్టగలమని, భవిష్యత్తులో ఇలాంటి ముప్పులు ఎదురైతే అత్యంత వేగంగా స్పందించగలమని నిరూపించింది.

**పేరులోనే మెసేజ్..**

పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారంతా మగవాళ్లే. ముఖ్యంగా జంటల్లో వారిని వేరు చేసి.. మతం అడిగి మరీ కాల్చి చంపారు. మృతులంతా హిందువులే. ఉగ్రమూకలపై ప్రతీకారం తీర్చుకునేలా ఈ ఆపరేషన్‌కు 'సిందూర్' అని పేరు పెట్టారు. ఈ పేరులోని ఆంగ్ల అక్షరాలు పూర్తిగా నలుపు రంగులో ఉన్నాయి. సిందూర్‌లోని 'ఓ' అనే ఆంగ్ల అక్షరం స్థానంలో కుంకుమ భరిణె ఉంచారు. ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీన్ని చూడొచ్చు.
నారీశక్తికి నిదర్శనం..
ఇక, ఈ ఆపరేషన్‌లో మహిళా అధికారులు కూడా కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కూడా భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళా అధికారులు కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వెల్లడించడం అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించింది. నారీ శక్తి, మహిళా నాయకత్వానికి ప్రతీకగా కేంద్రం మీడియా బ్రీఫింగ్ కోసం వీరిని ఎంచుకుంది.

**'సిందూర్' నేర్పిన పాఠాలు..**

మన సైనిక దళాల సంయుక్త కృషితో 'ఆపరేషన్ సిందూర్'లో భారత్ అద్భుతమైన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే, భవిష్యత్తులో యుద్ధాలు కేవలం గగనతలానికి మాత్రమే పరిమితం కావని ఈ మిలిటరీ ఆపరేషన్‌తో స్పష్టమైందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. సైబర్ వార్‌ఫేర్‌తో పాటు విభిన్న వ్యూహాలపై మనం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. 'సిందూర్' సమయంలో శత్రుదేశం నుంచి ముంచుకొచ్చిన డ్రోన్లను మనం సమర్థంగా ఎదుర్కొన్నాం. అదే సమయంలో సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన అసత్య ప్రచారాన్ని కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇలాంటి తప్పుడు సమాచారాల వ్యాప్తితో బలగాలతో పాటు దేశ పౌరుల ఆత్మస్థైర్యం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు.

**శత్రువు స్మార్ట్ అయితే..**

"సిందూర్ వేళ పాకిస్థాన్ కుప్పలుతెప్పలుగా డ్రోన్లను ప్రయోగించింది. వాటన్నింటిని మనం నేలకూల్చాం. కానీ, ప్రతిసారీ ఇలాగే జరగకపోవచ్చు. శత్రువు స్మార్ట్ అయితే.. మరోసారి ప్రమాదకర డ్రోన్లను ప్రయోగించే ప్రమాదం ఉంది. అలాంటి వాటిని గుర్తించి అడ్డుకోవడం కష్టతరం కావొచ్చు. అందుకే యాంటీ డ్రోన్ సామర్థ్యాలను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉంది" అని ఎయిర్ కమాండర్ గౌరవ్ ఎం. త్రిపాఠి (రిటైర్డ్) పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో కమాండర్ త్రిపాఠి కీలక పాత్ర పోషించారు. 'సిందూర్' సమయంలో ఎస్-400, ఆకాశ్ వంటి ఆయుధ వ్యవస్థలు శత్రు క్షిపణులు, డ్రోన్లను అడ్డుకున్నాయి, బ్రహ్మోస్ తదితర క్షిపణులు శత్రువుకు వణుకు పుట్టించాయని ఆయన తెలిపారు.

## శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

మొదటిపేజీ తరువాయి

శ్రీసిటీలో 70 వేల మంది ఉద్యోగుల్లో 35 వేల మంది మహిళలు ఉన్నారని.. శ్రీశక్తికి ఇది నిదర్శనమన్నారు. శ్రీసిటీలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ నెలాఖరులోపు ఏఐ ద్వారా నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టబోతున్నామని లోకేశ్ వెల్లడించారు. శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ సంస్థ వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 40 ఎకరాల స్థలం కేటాయించారు. ఒకటి, రెండు



టన్నుల సామర్థ్యం కలిగిన ఏసీలే కాకుండా భారీ పారిశ్రామిక సముదాయాలకు వినియోగించే 1000 టన్నుల నుంచి 5000 టన్నుల సామర్థ్యం కలిగిన కూలింగ్ సిస్టమ్స్‌ను క్యారియర్ సంస్థ తయారుచేయనుంది. ఉదయం సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడకు చేరుకున్న మంత్రి లోకేశ్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ మంత్రి ఆత్మీయంగా పలకరించి ఫొటోలు దిగారు. శ్రీసిటీలో శంకుస్థాపన అనంతరం మంత్రి లోకేశ్ తిరిగి ఉండవల్లికి వెళ్లనున్నారు.

# రాజన్న క్షేత్రంలో పరిశుభ్రతే లక్ష్యం: క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం!

**- తెల్లవారుజామునే పట్టణ పారిశుధ్యం పై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పెషల్ ఫోకస్**
**- అధికారులతో కలిసి ప్రధాన వీధుల్లో పారిశుధ్య పనులను పరిశీలించిన చైర్మన్**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో పట్టణ ప్రగతి**

వేములవాడ ఆర్ సి, మే 6, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

వేములవాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా బుధవారం తెల్లవారుజామున 4 గంటలకే ఆయన క్షేత్రస్థాయిలోకి దిగి అధికారులను, సిబ్బందిని



అప్రమత్తం చేశారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ?ప్రతిరోజూ వేలాది మంది భక్తులు సందర్శించే రాజన్న పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పారిశుధ్య పనుల్లో సిబ్బంది కానీ, అధికారులు కానీ అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. సానిటేషన్ సిబ్బంది కేటాయింపులు, పనుల ప్రగతిని ఆరా తీస్తూ, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని పుల్కం రాజు పేర్కొన్నారు. భక్తులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేస్తూ, పారిశుధ్య కార్మికులను మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.

# మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయాలి.

**- మహిళ భద్రతపై పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు: జిల్లా షీ టీమ్.**

మేకార్తి దినపత్రిక, మే 06 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

జిల్లాలో మహిళల భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈకార్యక్రమల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపుల నివారణ,పని ప్రదేశాల్లో మహిళల భద్రతా చర్యలు,మహిళ చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈసందర్భంగా ఈరోజు తంగలపల్లి మండల పరిధిలోని తడూర్, గోపాల్రావుపల్లి, లక్ష్మీపూర్, గ్రామాల్లో ఉపాధి హామీ పనికి వెళ్లే మహిళకు అవగాహన కల్పించి,వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు సుకుంటామని,ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని షీ టీమ్అధికారులు సూచించారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు. ఏప్రిల్ నెలలో జిల్లాలో వేధింపులకు పాల్పడిన వారిపై 04 ఫీ×='ం, 02 పెట్టి




కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐలు ప్రమీల,రవి , సిబ్బంది శ్రీలత, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, తరలింపు వేగంగా పూర్తి చేయాలి

**- ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తరలించాలి**
**- ప్రత్యామ్నాయంగా వాహనాలు సమకూర్చాలి**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులు, లారీల ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష**
**- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

మేకార్తి దినపత్రిక,మే -06 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపు వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులు, లారీల ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ





విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం సేకరణ చేస్తున్నామని వెల్లడించారు. నెమ్మదిగా అన్ లోడ్ చేస్తున్న రైస్ మిల్లులలకు నోటీసులు జారీ చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న హమాలీలకు అదనంగా తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కొనుగోళ్లలో వేగం పెంచాలని, ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ గోదాముల్లో ధాన్యం దిగుమతికి ఏర్పాట్లు తెలిపారు. లారీల కొరత లేకుండా చూడాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. రవాణా కొరత లేకుండా వ్యాన్లు, ట్రాక్టర్లు ఉపయోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. మిల్లులకు దగ్గరగా ఉన్న కొనుగోలు కేంద్రాలకు ట్రాక్టర్ లతో రవాణా చేసేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీఓ గీత, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమీద్. ఆధ్వర్యంలో**
**- సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్**

మేకార్తి దినపత్రిక మే 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పలు ఇందిరమ్మ గృహ ప్రవేశాలు ఎంతో వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న కళ ఈరోజు నెరవేరిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులు మరియు ఉచిత బస్సు ఉచిత కరెంట్ రైతులకు రుణమాఫీ గాని 500 కి గ్యాస్



సబ్సిడీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు సిరిసిల్ల నియోజకవర్గం కేకే మహేందర్ రెడ్డి అన్న గారికి మన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆది శ్రీనివాస్ గారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో ఇట్టి శుభకార్య కార్యక్రమాలు జరిగాయి, లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు,కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాల రాజవీర్ అక్క పెల్లి బాలయ్య ప్రవీణ్ నరేష్ వర్మ వేషాల వెంకటి గౌరీ శంకర్ రాజశేఖర్ నల్ల రాజకుమార్ వాడి సభ్యులు రెడ్డి మల్ల రాజనర్స్ ఎడబోయిన ప్రభాకర్ నాంపల్లి కోటలింగం నాయకులు పాల్గొన్నారు

# ఏసీబీ కి చిక్కిన బోధన్ ఎస్ఐ

**- రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

మేకార్తి దినపత్రిక,బోధన్ నిజామాబాద్ జిల్లా: ప్రతినిధి



లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖాధికారులు బోధన్ ఎస్ఐ 1 భాస్కర చారీ ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ 1 పనిచేస్తున్న బాస్కర చారి ఒక వ్యక్తి నుంచి రూ.7 వేల లంచం తీసుకుంటుండగా నిజామాబాద్ రెంజ్ ఎసిబి డిఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. ఒక సివిల్ వివాదానికి సంబంధించిన విషయంలో లేదా పాత కేసులో సెక్షన్ మార్పు కోసం ఈ లంచం డిమాండ్ చేసినట్లు ప్రాథమిక సమాచారం. ఆయనపై అవినీతి నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఉన్నతాధికారుల ప్రమేయం పై విచారణ జరుగుతుంది. నిజామాబాద్ జిల్లా లో వర్ని ఎస్ఐ ఏసీబీకి దొరికిన తర్వాత మరో ఎస్ఐ అవినీతి కేసులో పట్టుబడటం తొలిసారి.

# సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ కార్యక్రమం

వేములవాడ, మే 6, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

వేములవాడ : వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజు న అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ



బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ ఈ రోజు యాచాకులకి పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు మాకు సహకరించిన దాతలు పులి రాంబాబు పుట్టినరోజు సందర్భంగా మరియు ట్రస్ట్ సభ్యుడు బోడిగే రాజు రజని పెళ్లి రోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, నాగుల విష్ణు ,శివరాత్రి వెంకటేష్,వేముల సతీష్,గౌశీటీ నవీన్ , తదితరులు పాల్గొన్నారు...

# ప్రాథమిక సహకార సంఘాలకు పూర్వ వైభవం..

**- పాక్స్ ఛైర్మెన్ తిప్పని శ్రీనివాస్..**
**- హైకోర్టు తీర్పు మేరకు విధుల్లో చేరిన పాక్స్ పాలకవర్గం..**

మేకార్తి దినపత్రిక, మే 06 చందుర్తి మండల రిపోర్టర్.



తెలంగాణలో గతంలో రద్దు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్) పాలక వర్గాలను తిరిగి పునర్నియమించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా తిప్పని శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. కోర్టు తీర్పును అనుసరించి చైర్మన్‌తో పాటు పాలక వర్గ సభ్యులు ఈ రోజు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో సహకార సంఘాలకు పూర్వ వైభవం వచ్చిందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలక వర్గం పని చేస్తుందని పేర్కొన్నారు. సంఘం పరిధిలోని రైతులకు అవసరమైన సేవలు మరియు రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, సహకార సంఘం అధికారులు మరియు పలువురు కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక, మే 06 చందుర్తి మండల రిపోర్టర్.



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో గంగపుత్ర సంఘం వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం శ్రీ గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..

# చుంచనకోట గ్రామంలో బడిబాట కార్యక్రమం.

మేకార్తి దినపత్రిక మే 06 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాష్ట్ర ప్రభుత్వశీ చేపట్టిన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా చుంచనకోట గ్రామంలోబడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలసి కొంతమంది విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవడం జరిగినది .ప్రధాన ఉపాధ్యాయులు జి జ్యోతి ఉపాధ్యాయులు ఏ వెంకటేష్ మల్లికార్జున్, శారద, రజిత, చుంచనకోట గ్రామ ఉపాధ్యాయుడు డి.కిష్టయ్య గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కొడాలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ కార్యక్రమం

వేములవాడ, మే 6, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



వేములవాడ : వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజు న అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ ఈ రోజు యాచాకులకి పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు మాకు సహకరించిన దాతలు పులి రాంబాబు పుట్టినరోజు సందర్భంగా మరియు ట్రస్ట్ సభ్యుడు బోడిగే రాజు రజని పెళ్లి రోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, నాగుల విష్ణు ,శివరాత్రి వెంకటేష్,వేముల సతీష్,గౌశీటీ నవీన్ , తదితరులు పాల్గొన్నారు...

# చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కట్ల రవీందర్

మేకార్తి దినపత్రిక, మే 06 చందుర్తి మండల రిపోర్టర్



గతంలో చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన శ్రీ జి. వెంకటేశ్వర్లు డీఎస్పీగా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో, శ్రీ కె. రవీందర్ బుధవారం చందుర్తి సర్కిల్ కార్యాలయంలో నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, సిబ్బంది మరియు చందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రంగారెడ్డిలో ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి



మేకార్తి దినపత్రిక మే 06 ప్రతినిధి

రంగారెడ్డిలో పంచాయతీ కార్యదర్శి, డిమాండ్ చేసిన రూ.30,000 నుండి తగ్గించిన రూ.20,000 లంచం తీసుకుంటుండగా తెలంగాణఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.భూపవస్తుపని, సర్టిఫికేట్ల కోసం డబ్బు తీసుకున్నారు. అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు హైదరాబాద్ ఏసీబీ అవినీతి

# చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కట్ల రవీందర్ గారు



మేకార్తి దినపత్రిక, మే 06 చందుర్తి మండల రిపోర్టర్.

గతంలో చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన శ్రీ జి. వెంకటేశ్వర్లు గారు డీఎస్పీగా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో, శ్రీ కె. రవీందర్ గారు బుధవారం చందుర్తి సర్కిల్ కార్యాలయంలో నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, సిబ్బంది మరియు చందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

# వస్త్ర పరిశ్రమలకు కోటి చీరల ప్రభుత్వ ఆర్డర్

**- ప్రభుత్వ ఆర్డర్ ను గడువులోగా పూర్తి చేయాలి**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- హాజరైన హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**





మేకార్తి దినపత్రిక, మే -06 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమలకు ప్రజా ప్రభుత్వం కోటి ఇందిరా మహిళా శక్తి నూతన చీరల ఆర్డర్ ను అందజేసిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. గత ఏడాది 6 కోట్ల 85 లక్షల చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం అందజేసిందని, ఈ ఏడాది రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 130 మ్యాక్స్ సంఘాలతో పాటు కరీంనగర్ జిల్లా గర్షకుర్తి, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, జనగాం, యాదాద్రి జిల్లాలకు కలిపి మొత్తం 7 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చిందని, వీటిలో 95 లక్షల చీరలు (6.3 మీటర్ల పొడవు), 5 లక్షల చీరలు (9 మీటర్ల పొడవు) ఉన్నవి ఆర్డర్ ఇచ్చారని అధికారులు తెలిపారు.రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మొత్తం కోటి చీరల ఆర్డర్ ను అందజేసే కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా.. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన రంగుల చీరలను ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోటి మంది మహిళలకు కోటి చీరలు ఇవ్వాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే వస్త్ర పరిశ్రమ సంక్షేమం .. ఆర్థిక వృద్ధికి ఈ ఆర్డర్లు ఎంతో మేలు చేస్తాయని వెల్లడించారు. గత ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ పూర్తి చేసిన వస్త్ర పరిశ్రమ బాధ్యులను అభినందించారు.సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 60 లక్షల చీరలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరలు, గోచి చీరలు 5 లక్షలు మొత్తం కోటి చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిందని వెల్లడించారు. ఇప్పటికే బకాయి ఉన్న దాదాపు రూపాయలు 352 కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారని స్పష్టం చేశారు. వస్త్ర పరిశ్రమ కు ఉపయోగపడేలా వేములవాడలో రూ. 50 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి యారన్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, 90 శాతం క్రెడిట్ పై యార్న్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వస్ర పరిశ్రమను అభివృద్ధిలోకి తీసుకురావాలని అన్ని కార్యక్రమాలను చేపడుతు న్నదని, పరిశ్రమలోని బాధ్యులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ వెంట ఉందని, అభివృద్ధికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.ఆర్టీసీ సమ్మెను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చించి వారి సమస్యకు పరిష్కారం చూపిందని గుర్తు చేశారు. దీంతో ఆర్టీసీలోని దాదాపు 40 వేల మంది కార్మికులకు మేలు చేకూరుతుందని వివరిం చారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని, ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు పక్కా కార్యాచరణతో ముందుకెళ్తుందని వెల్లడించారు.నేతన్నకు భద్రత కింద రూ. 5 లక్షల బీమా ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని అలాగే చేనేత కార్మికులకు రూపాయల లక్షలు రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 25 హెచ్ పీ ల వరకు విస్తరణ, కేటగిరీ మార్పు, ఇతర సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల ఆదేశాల మేరకు ఎస్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరిస్తు న్నామని తెలిపారు వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ఉపాధికి భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు.అనంతరం హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ మాట్లాడుతూ..వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళాశక్తి చీరలు నాణ్యతతో ఉన్నాయని రానున్న ప్రభుత్వ ఆర్డర్లో కూడా నిబంధనల ప్రకారం నాణ్యతతో తయారు చేయాలని సూచించారు. చీరల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వ లక్ష్యం వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించడం అలాగే మార్పు తీసుకురావడం ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. సిరిసిల్ల అలాగే ఇతర ప్రాంతాల వస్త్ర పరిశ్రమ బాధ్యులు సొంతంగానే చీరలు ఇతర వస్త్రాలు నేస్తూ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. మిగతా యజమానులు ఆసాములు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఆర్థికంగా సాయన్న సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.వస్ర పరిశ్రమ స్వయం సమృద్ధి సాధించాలని మార్కెట్తో అనుసంధానమై ఉండాలని ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా శక్తి చీరలను ప్రజా ప్రభుత్వం అందజేసిందని, దీంతో పరిశ్రమకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి అవకాశం ఉంటుందని వెల్లడించారు. వస్ర పరిశ్రమ యజమానులు ఆసాములు కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడకుండా యారన్ బ్యాంక్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు మార్కెట్లో వస్తున్న మార్పులను గమనిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్థానిక వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళా శక్తి చీరలు పండుగలు, ఇతర కార్యక్రమాల్లో మహిళలు ధరించడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా చీరలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల శ్రమ, పనితనానికి ఈ చీరలు గుర్తుగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాములు నాయక్, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర రావు, ఏడీ సంతోష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు ముఖ్యమంత్రిగా రేపే విజయ్ ప్రమాణ స్వీకారం?




మేకార్తి దినపత్రిక, మే 06 ప్రతినిధి

ఇప్పటికే కాంగ్రెస్ మద్దతు ప్రకటన. మరికొంతమంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు కూడా కలిసి రానున్నారు. ఎంజీఆర్, ఎన్టీఆర్ అనంతరం చరిత్ర సృష్టించబోతున్న విజయ్

# వరకట్నం కేసు.. స్వదేశానికి చేరుకున్న ప్రయాణికుడి అరెస్టు



వరకట్న వేధింపుల కేసులో పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న ఓ వ్యక్తి ఇమ్మిగ్రేషన్ అధికారులకు పట్టుబడిన సంఘటన శంషాబాద్ విమానాశ్రయంలో బుధవారం చోటు చేసుకుంది. ఎయిర్‌పోర్ట్ అధికారుల కథనం ప్రకారం.. నిర్మల్‌కు చెందిన తాళ్లపల్లి ప్రతాప్ అదనపు కట్నం కోసం భార్యను శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడు. వేధింపులు భరించలేక ఆమె నిర్మల్ రాణా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వరకట్న వేధింపుల కేసు నమోదు చేశారు. సమాచారం తెలుసుకున్న ప్రతాప్.. గల్ఫ్‌కు పారిపోయాడు. పోలీసులు లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్‌వోసీ) జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం దుబాయ్‌లో విమానం ఎక్కి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగాడు. విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న క్రమంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అతన్ని అదుపులోకి తీసుకొని.. నిర్మల్ పోలీసులకు అప్పగించారు.

# గంజాయి విక్రేతల అరెస్ట్ ...

వేములవాడ, మే 6, మేకార్తి దినపత్రిక ప్రతినిధి




వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు చెక్కపల్లి రోడ్లోని పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయం జరగనున్నట్లు తెలిసి, ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు చేసి దాడి నిర్వహించబడింది.ఈ రోజు మధ్యాహ్నం సుమారు 12:40 గంటలకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ బృందం, అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు 1. జడల నాగరాజు (50 సంవత్సరాలు), నాంపెల్లి గ్రామం 2.వడిచర్ల జాన్ ప్రతాప్ రెడ్డి (60 సంవత్సరాలు), నాంపెల్లి గ్రామం అని గుర్తించారు. వారి వద్ద నుండి:160 గ్రాముల గంజాయి (అంచనా విలువ రూ. 8,000/-) ఒక ఎఅజశీ మొబైల్ ఫోన్ ఒక హీరో ఎఖీ డీలక్స్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు వేములవాడకు చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, కొంత వినియోగించి, మిగిలినదాన్ని విక్రయించడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగించబడుతుంది.వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి.

# శ్రీ శ్రీ మడేలేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ.. కళ్యాణము

**హాజరైన కొండూరి రవీందర్ రావు**

మేకార్తి దినపత్రిక మే 6 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో శ్రీ శ్రీ మడలేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం రజక సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కార్యక్రమాలు స్వామి వారికి విగ్రహ ప్రతిష్ట బోనాలు స్వామివారి కళ్యాణం వేద పండితుల నాగరాజ్ శర్మ నేతృత్వంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణానికి రజక కుల బాంధవులు పాల్గొని స్వామి వారికి మంగళారతులు కర్ణ కానుకలు ఒడిబియ్యం సమర్పించి స్వామివారికి మొక్కులు చెల్లించారు ఇట్టి కల్యాణానికి నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు. గ్రామ సర్పంచ్ బాలరాజు గౌడ్ విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారికి ఆలయ కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించారు వారితోపాటు పలువురు నేతలు నాయకులు పాల్గొన్నారు అనంతరం రజక సంఘం సభ్యులు అన్నదాన

# తాళ్లపెల్లి గ్రామంలో పేద కుటుంబ అడబిడ్డ వివాహానికి 10000 వేల రూపాయల

**- టేక్ మంచాలను అందజెసిన బెంద్రం.తిరుపతిరెడ్డి**



మేకార్తి దినపత్రిక, మే 06 రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీనివాస్ గౌడ్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల తాళ్ళపెల్లి గ్రామంలోని పేద కుటుంబం శ్రీ॥ షే॥ కొమిరే.శ్రీనివాస్ - మంగ పుత్రిక సోని - కుమారా స్వామి వివాహానికి టేక్ మంచాలు 10000 వేల రూపాయల వస్తువులను ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతు.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కూతురుల వివాహలకి ఎల్లపుడు కల్యాణ కానుకలు సహాయాలు చేస్తునేవుంటామన్నారు, అన్ని గ్రామాలలోనీ, సేవాప్రాతినిధులు, యువకులు సమాచారందించలన్నారు. ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవప్రతినిదులు కొమిరే.లక్ష్మణ్ పల్లె.సాయి ప్రసాద్ రెడ్డి కోమటిరెడ్డి.కిట్టారెడ్డి బత్తిని.సంతూ గజ్జల . శ్రీనివాస్ దూది.వెంకట్ రెడ్డి వంతద్పుల.లక్ష్మణ్ గుగ్గిళ్ళ.అజయ్ గుగ్గిళ్ళ.ఆంజనేయులు గౌడ్ గుగ్గిళ్ళ.విజయ్ బత్తిని. సుమంత్ నూతన వధువరులను ఆశీర్వదించినారు.

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసిన ముస్తఫానగర్ గ్రామస్తులు



మేకార్తి దినపత్రిక మే 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామస్తులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాలతో సన్మానం చేసినారు గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలోని అంబేద్కర్ టార్చ్ వద్ద హైమస్ లైట్స్ కావాలని వారికి వివరించారు మరియు పోచమ్మ టెంపుల్ వద్ద కు కావాలని అడిగారు అడిగిన వెంటనే కాదనలేక చేయిస్తానని వారు చెప్పారు గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు అధికార ప్రతినిధి బండ రమేష్ చెరిపల్లి సతీష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎవరు లేని ఇంట్లో మంటలు.

మేకార్తి దినపత్రిక మే 06 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



అక్బర్ పెట్ భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో బొమ్మర శ్రీకర్ వాళ్ళు తాళం వేసి వేరే బంధువులు ఇంట్లోకి వెళ్ళడం జరిగింది . హఠాత్తుగా మంటలు నెలకొన్న యి చుట్టుపక్కలవల్లు చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసు లు అంటుకున్న ఇంట్లో జె సి బి సహాయముతో షీటర్ పగలకొట్టి వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు అర్పడం జరిగింది .ఇంట్లో వస్తువులు. కిరణం షాప్ ఉన్న సామాను కాలిపోవడం జరిగింది.ఆస్తినష్టం జరిగింది . ప్రాణనష్టం జరగలేదు. చుట్టుపక్కలవల్లు ఊపిరిపీల్చుకోవడం జరిగింది.

# ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామాయణం మనేశ్వరరావు

మేకార్తి దినపత్రిక మే 6

ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామాయణం మనేశ్వరరావు ఎన్నిక అయ్యారు . బార్ అసోసియేషన్ ఎన్నికలు రాష్ట్ర స్థాయి బార్ కౌన్సిల్‌ల ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ ఎన్నికలలో భాగంగా ఫిబ్రవరి ప్రారంభంలోనే ఓటరు అర్హతను ధృవీకరిస్తారు. ఆ తర్వాత, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడానికి సాధారణంగా మార్చి నెలాఖరులో రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ప్రధాన కార్యదర్శి తయారుచేసే తుది ఓటర్ల జాబితాలో చేర్చబడటానికి, సభ్యులు తమ బకాయిలను (సాధారణంగా ఫిబ్రవరి ప్రారంభం నాటికి) చెల్లించాలి. కార్యనిర్వాహక కమిటీలు సాధారణంగా ప్రతి సంవత్సరం మార్చి చివరి వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను నిర్ణయిస్తాయి. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి అనుభవజ్ఞులైన సభ్యులను (ఉదాహరణకు, 20ం సంవత్సరాల అనుభవం ఉన్నవారు) రిటర్నింగ్ అధికారులుగా నియమిస్తారు.



అభ్యర్థులు కఠినమైన ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలి మరియు నామినేషన్లు దాఖలు చేసేటప్పుడు ఒక అంగీకార పత్రంపై సంతకం చేయాలి. 2026 - 2027 సంవత్సరానికి ముమ్మిడివరం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది రామాయణం మనేశ్వరరావు ఎన్నికయ్యారు. ముమ్మిడివరంలోని కోర్టు ప్రాంగణంలో బుధవారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష స్థానానికి రామాయణం మనేశ్వరరావు, కుచ్చర్లపాటి రామకృష్ణ రాజు, గోనమండ వెంకటేశ్వరరావు పోటీ పడ్డారు. మొత్తం 79 ఓట్లు ఉండగా, 70 ఓట్లు పోలయ్యాయి. రామాయణం మనేశ్వరరావుకి 37 ఓట్లు, కుచ్చర్లపాటి రామకృష్ణ రాజుకి 32 ఓట్లు, గోనమండ వెంకటేశ్వరరావుకి 1 ఓటు, వచ్చాయి. 5 ఓట్ల తేడాతో రామాయణం మనేశ్వరరావు గెలుపొంది, అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన వడ్డి నాగేశ్వరావు, కాశి సింహాద్రి వర్యులు ప్రకటించారు. మిగతా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికయిన వారిలో వైస్ ప్రెసిడెంట్ గా వడ్డీ త్రిమూర్తులు, జనరల్ సెక్రటరీగా పి.వి.వి సత్యనారాయణ మూర్తి, లైబ్రరీ సెక్రెటరీ మాదే యోగేశ్వరి, ట్రెజరర్ గా వెంకట్రావు, జాయింట్ సెక్రటరీగా కాశీ పృథ్వీరాజ్, లేడీస్ రిప్రజెంటేటివ్ గా మట్ట రమ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికయిన కార్యవర్గానికి ఏ.జి.పి కాశి సిద్దార్థ కుమార్, ధోనిపాటి ఆంజనేయులు, బీర ప్రసాద్ బాబు, ఆర్.ఎస్.ఎన్ మూర్తి, కె.ఎల్.వి. ప్రసాద్ రావు, పోలిశెట్టి రాజేష్ కుమార్, కాశి జగజీవన్ రావు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఏ. వలియా బాబా, పలివేల నరేష్, తదితరులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలను సందర్శించిన ఉగాండా రాజదంపతులు మరియు విద్యా ప్రతినిధులు

మేకార్తి దినపత్రిక మే 6

ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలను ఉగాండా రాజదంపతులు మరియు విద్యా ప్రతినిధులు సందర్శించినట్లు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. కళాశాలలో ఉన్న కోర్సులను, విద్యా ప్రమాణాలను చర్చించి ఉగాండా దేశ విద్యార్థులను ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో చేర్పించడానికి అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఉగాండా రాజదంపతులు హెచ్‌ఆర్‌హెచ్ పాల్ సండే ఎమోలోట్ ఎటోమెయిలెంగ్ ఎమోరిమోర్ పాపా ఇటెసో ఐఐయో మరియు హెచ్‌ఆర్‌హెచ్ జూలియట్ ఎమోలోట్ కింగ్, క్వీన్ ఆఫ్ టెసో కింగ్‌డమ్, ఉగాండా వారు కళాశాలకు విచ్చేసారు. వీరితో పాటు ఇటెసో కల్చరల్ యూనియన్ విద్యా మరియు క్రీడల మంత్రి ఒబిలాన్ అబుబకర్ ఉమర్, ఇటెసో కల్చరల్ యూనియన్ విద్యా సంచాలకులు అగుటి జామ్, సొరోటి విశ్వవిద్యాలయం అకడమిక్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఒకెల్లో గ్రెగొరీ జేమ్స్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కబ్విగు శామ్యూల్, గులు విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు డాక్టర్ జోసెఫ్ ఓపుల్ వంటి విద్యా ప్రతినిధులు ఆదిత్య కళాశాల తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఉగాండా రాజ



దంపతులు మరియు విద్యా ప్రతినిధులు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఒప్పందాన్ని గుర్తుంచుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కళాశాలలో ఉన్న సదుపాయాలను, కోర్సులను, కళాశాలలు సాధించిన విజయాలను, బోధన పద్ధతులను వివరించారు. అనంతరం రాజ దంపతులు కళాశాల గ్రంథాలయాన్ని, ప్రయోగశాలలను, ఏ ఐ, కంప్యూటర్ ల్యాబ్ లతోపాటు, ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ ల్యాబ్ లను సందర్శించారు. ఉగాండా ప్రతినిధులు ఆదిత్య విద్యాసంస్థలలో సదుపాయాలను గమనిస్తూ అభినందించటం సంతోషంగా ఉందని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, విదేశీ విద్యార్థుల సంచాలకులు జాఫర్, ఆదిత్య డిగ్రీ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం. ఎంపీడీవో

మేకార్తి దినపత్రిక మే 6

స్థానిక ఆర్టీసీ బస్టాండు సెంటర్లో పారిశుద్ధ్య కార్మికులు పరిసరాలు పరిశుభ్రపరిచారు. స్వచ్ఛ పదం ప్రోగ్రాంలో భాగంగా బుధవారం సత్తెనపల్లి -అమరావతి మెయిన్ రోడ్డు కి ఇరువైపులా ఉన్న చెత్త తొలగించారు. ఎంపీడీవో సాయి లీల చెత్త తొలగింపు ప్రదేశాన్ని పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త విడివిడిగా సేకరించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు




7కొలతల ప్రకారం పని చేయండి - ఎంపీడీవో

లగడపాడు రోడ్ లోని ఎస్ మైనర్ పరిసర ప్రాంతాల్లో పంట పొలాలకు వెళ్లే కాలవ పూడుక తీత పనులు ఉపాధి కూలీలు బుధవారం చేపట్టారు. ఎంపీడీవో సాయి లీల పనులను పరిశీలించారు. కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మస్టర్ రోల్ ప్రకారం పని కోరబడిన కూలీలు మాత్రమే పనిలో పాల్గొనాలని ఒకరు పేరు మీద మరొకరు రాకూడదన్నారు. పనికి తగ్గ వేతనం లభిస్తుందని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వినియోగించుకొని కరువు సమయంలో పేదలు నిర్భయంగా జీవించాలని ఆమె కోరారు. పరస గ్రామంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎంపీడీవో సాయి లీల చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కోటమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# లంపకలోవలో ఉపాధి శ్రామికుల మధ్య ఘనంగా గొంతిన సురేష్ జన్మదిన వేడుకలు

– పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు

మేకార్తి దినపత్రిక మే 6



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో లంపకలోవ సొసైటీ మాజీ చైర్మన్,తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిన సురేష్ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఉపాధి హామీ పథకం శ్రామికుల మధ్య ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రామికులకు స్వీట్లు,మజ్జిగ పంపిణీ చేసి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రామికులు సురేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయన సామాజిక సేవలను కొనియాడారు.గొంతిన సురేష్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని శ్రామికులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.సోషల్ మీడియాలో మరియు వ్యక్తిగతంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బడిలో పిల్లల నమోదు పెంచాలి

ఎమ్ పి డి ఓ జె రాంబాబు



మేకార్తి దినపత్రిక మే 6

మండల కేంద్రమైన కాజులూరు లోని మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఎమ్ పి డి ఓ జె రాంబాబు అధ్యక్షత న సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ బడిలో పిల్లల నమోదు పెంచడం , 10 వ తరగతి పరిక్షలలో ఉత్తీర్ణులు అయి, ఉన్నత తరగతులకు వెళ్తున్న విధ్యార్ధులకు సమానంగా (సుమారు 610 మంది) ని కొత్తగా ఎన్రోల్ చేయడానికి అనుగుణంగా ఎన్రోల్ మెంట్ డ్రైవ్ లను నిర్వహించాలన్నారు . 10 వ తరగతి నందు ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు అందరిని పరిక్షలలో ఉత్తీర్ణులు చేయడానికి నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షణ చేయవలసినదిగా మండల విద్యాధికారి -- ×× జాన్, సి.ఆర్.పి.లు, ఐ.సి.డి.యస్ సిబ్బంది , మండలం నందు గల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్స్ వారికి ఆదేశములు జారి చేస్తూ, జిల్లా కలెక్టర్, కాకినాడ వారి ఆదేశముల ప్రకారం గత సంవత్సరం ఉన్న విద్యార్ధుల సంఖ్య కంటే కనీసం 10 మందిని అదనంగా ప్రతి స్కూల్ లో ఎన్రోల్ మెంట్ పెంచాలని సూచించారు .

# యలవర్రులో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘు నిధులతో సీసీ డ్రైన్ల పనులు ప్రారంభం

మేకార్తి దినపత్రిక మే 6



బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలోని యలవర్రు గ్రామంలో ఎస్సీ ఏరియాలోని జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు బుధవారం ప్రారంభించినట్లు ఎంపీడీవో, భవనం మారుతి శేషమాంబ తెలిపారు.ఈ క్రమంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘు నిధులు రూ.10 లక్షలు మంజూరు అయ్యాయని వివరించారు. పనులలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ,ఎల్. జాన్ ప్రదీప్ పర్యవేక్షిస్తున్నారు. కనీసం 10 మందిని అదనంగా ప్రతి స్కూల్ లో ఎన్రోల్ మెంట్ పెంచాలని సూచించారు .

# సమంత సినిమా వాయిదా.. కొత్త విడుదల తేదీ ఇదే




ప్రముఖ నటి సమంత సినిమా 'మా ఇంటి బంగారం' విడుదల వాయిదా పడింది. ఈ నెల 15న రిలీజ్ చేయాలనుకున్న ఈ చిత్రాన్ని.. జూన్ 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఐపీఎల్ కీలక దశకు చేరుకుంటున్న నేపథ్యంలో పోస్ట్‌పోన్ చేశారు.'ఓ బేబీ' తర్వాత సమంత ప్రధాన పాత్రలో దర్శకురాలు నందినిరెడ్డి తెరకెక్కించిన చిత్రమిది. బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య మరో కీలక పాత్రధారి. క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందిన ఈ చిత్రంలో సమంత.. మునుపెన్నడూ చూడని లుక్‌లో కనిపించనున్నారు. ఈ సినిమాలో ఆమె ఫైట్స్ కూడా చేయడం విశేషం. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మించిన రెండో సినిమా ఇది. ఆమె భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు.

# విజయ్ విజయంతో మారిన సీన్

## జననాయగన్ విడుదలకు క్లియర్ కానున్న లైన్

తమిళ స్టార్ హీరో జోసెఫ్ విజయ్ సినీ ప్రయాణంలో అత్యంత కీలకంగా నిలిచిన చిత్రం 'జన నాయగన్' ఇప్పుడు ఇండియన్ సినిమా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను తన ఆఖరి చిత్రంగా ప్రకటించిన విజయ్, ఇకపై పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతిభావంతుడైన దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రం అసలు ఎన్నికలకు ముందు విడుదల కావాల్సి ఉంది. అయితే పలు కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. నిర్మాణంలో ఆలస్యం, రాజకీయ పరిస్థితులు, అలాగే అనుకోని అడ్డంకులు 'జన నాయగన్' ప్రయాణాన్ని కష్టతరం చేశాయి. ఇంతేకాకుండా, ఈ చిత్రానికి






సంబంధించిన ఓటిటి డీల్ కూడా మధ్యలో నిలిచిపోయినట్లు ప్రచారం జరిగింది. అదే సమయంలో సినిమాపై ఉన్న హైప్ కూడా కొంత వరకు తగ్గిందనే అభిప్రాయాలు వినిపించాయి.

ఈ పరిణామాలన్నీ కలిసి సినిమా ప్రభావం తగ్గిపోయిందనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే తాజా రాజకీయ పరిణామాలు 'జన నాయగన్'కు పూర్తిగా కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.

తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని పార్టీ ఘనవిజయం సాధించడంతో ఆయన అభిమానుల్లో అపారమైన ఉత్సాహం కనిపిస్తోంది. ఒక హీరోగా మాత్రమే కాకుండా, నాయకుడిగా కూడా విజయ్‌పై ఉన్న విశ్వాసం ఇప్పుడు మరింత బలపడింది. ఇప్పటికే గతంలో 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' వంటి భారీ ప్రాజెక్ట్‌తో విజయ్ తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించారు. భారీ బడ్జెట్, భారీ అంచనాల మధ్య వచ్చిన ఆ సినిమా కూడా అనుమానాలను చెరిపేసి మంచి వసూళ్లు సాధించింది. ఇప్పుడు అదే స్థాయిలో, అంతకంటే ఎక్కువగా 'జన నాయగన్'పై అంచనాలు నెలకొన్నాయి.ముఖ్యంగా, ఒక నటుడు ముఖ్యమంత్రిగా మారిన తర్వాత విడుదలవుతున్న అతని ఆఖరి సినిమా కావడం ఈ చిత్రానికి అదనపు క్రేజ్ తీసుకొచ్చింది. అభిమానులు ఈ సినిమాను కేవలం సినిమాగా కాకుండా, ఒక భావోద్వేగంగా చూస్తున్నారు. తమ హీరో రాజకీయాల్లో విజయం సాధించిన ఆనందంలో, ఈ సినిమాకు అపారమైన ఓపెనింగ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. బాక్సాఫీస్ ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'జన నాయగన్' ఓపెనింగ్స్ కోలీవుడ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా రికార్డులు బద్దలు కొట్టే అవకాశముంది. మొదటి రోజు వసూళ్లు ఊహించలేనంత స్థాయిలో ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకవేళ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే, వసూళ్లు ఎక్కడ ఆగుతాయో అంచనా వేయడం కూడా కష్టమవుతుంది.

## ఫౌజీ షూటింగ్ యూనిట్ కారుకు ప్రమాదం

### ప్రమాదంలో ఒకరు మృతి...పలువురికి గాయాలు

ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఫౌజీ' మూవీ షూటింగ్ కి వెళుతున్న వాహనానికి ప్రమాదం జరగడంతో విషాదం చోటు చేసుకుంది. సినిమా షూటింగ్‌లో భాగంగా ప్రొడక్షన్ యూనిట్ సభ్యులు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురవడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. యూనిట్ సభ్యులు షూటింగ్ కోసం బయలుదేరగా, ఆ కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి



చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో 'ఫౌజీ' చిత్ర యూనిట్‌లో తీవ్ర ఆందోళన నెలకొంది. చిత్రబృందం సభ్యులు గాయపడిన వారి ఆరోగ్యంపై ఆరా తీస్తూ, అవసరమైన సహాయం అందించేందుకు ముందుకొస్తున్నారు. ప్రమాదంలో ఒకరి మృతి చెందడం సినిమా యూనిట్‌ను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇక ఈ చిత్రాన్ని 'సీతారామం'తో గుర్తింపు పొందిన దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్నారు. ప్రేమ, దేశభక్తి, యాక్షన్ మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలను సొంతం చేసుకుంది.

## విశ్వంభర బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్

### హరిగౌరవకు అప్పగించిన చిత్రబృందం

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా సోషియో-ఫాంటసీ చిత్రం విశ్వంభరపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న చిరంజీవి, ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'బింబిసార'తో సక్సెస్ అందుకున్న దర్శకుడు మల్లిడి వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. పురాణాల నేపథ్యంలో 14 లోకాల కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా నిలవనుందని చిత్రబృందం చెబుతోంది. లోకాలను కాపాడే రక్షకుడిగా చిరంజీవి వింటేజ్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష కృష్ణన్ నటిస్తోంది. దాదాపు దశాబ్దం తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం విశేషం. అలాగే ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జూలై 10న ఈ చిత్రం విడుదలయ్యే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో ఆసక్తికర మార్పు చోటుచేసుకుంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం, నేపథ్య సంగీతం బాధ్యతలను యువ సంగీత దర్శకుడు హరి గౌరకు అప్పగించినట్లు తెలుస్తోంది. పాటల కంపోజిషన్‌ను కీరవాణి చూసుకుంటుండగా, భారీ యాక్షన్ సన్నివేశాలు, ఫాంటసీ ఎలిమెంట్స్‌కు పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించే బాధ్యతను హరి గౌర తీసుకున్నారని సమాచారం. ఇప్పటికే ఆయన తన పనిని ప్రారంభించారని సినీ వర్గాలు చెబుతున్నాయి. హరి గౌర గతంలో చేసిన ప్రాజెక్టులు ఆయన ప్రతిభను నిరూపించాయి. ముఖ్యంగా హనుమాన్ చిత్రానికి అందించిన సంగీతం మంచి ప్రశంసలు అందుకుంది. అలాగే 'మిరాయ్' వంటి సినిమాలకు ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. మెలోడీస్‌తో పాటు గూస్‌బమ్స్ తెప్పించే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఇవ్వడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో 'విశ్వంభర'లో హరి గౌర ఎంట్రీ సినిమాకు మరో ప్లస్ పాయింట్‌గా మారనుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.

## దీపాల వెలుగుల్లో.. అవని మెరుపులు

కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు వశిష్ఠ కలయికలో రూపొందిన చిత్రం 'విశ్వంభర'. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించారు. త్రిష కథానాయిక. సోమవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి తన లుక్‌ను విడుదల చేశారు. అందులో త్రిష దీపాలతో నిండిన పల్లెం పట్టుకుని చిరునవ్వులు చిందిస్తూ కనిపించింది. ఈ చిత్రంలో ఆమె అవని అనే పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఈ సోషియో ఫాంటసీ చిత్రం ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. నిర్మాణానంతర పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత ఇవ్వనున్నారు. ఇందులో ఆషికా రంగనాథ్ మరో నాయికగా నటించగా.. మౌని రాయ్ ప్రత్యేక గీతంలో ఆడిపాడారు. కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతమందించగా.. భీమ్స్ ప్రత్యేక గీతానికి స్వరాలు సమకూర్చారు.



## 'కల్ హో నా హో'లో నైనా పాత్ర

# మొదట కరీనా.. తర్వాత ప్రీతి జింతా!




హిందీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రాల్లో 'కల్ హో నా హో' ముందు వరుసలో ఉంటుంది. బాలీవుడ అగ్రహీరో షారుక్ ఖాన్, సైఫ్ అలీఖాన్, ప్రీతి జింటా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ రోమాంటిక్ డ్రామాలో నైనా పాత్రలో కనిపించి కుర్రకారుని అలరించింది ప్రీతి.

ఈ పాత్రను మొదట్లో కరీనా కప్పూర్‌కు ఆఫర్ చేసారట. కొన్ని కారణాల వల్ల ఆమె దీంట్లో భాగం కాకపోవడంతో. ఆ పాత్రలో ప్రీతిని తీసుకున్నార్ర చిత్రబృందం.





### "అది నాకు రాసి పెట్టి ఉంది!"

"దీనిపై అప్పట్లోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రీతి స్పందిస్తూ.. "మీరు ఓ షాప్‌కి వెళ్లి ఒక జీన్స్ ప్యాంట్‌ను వేసుకొని చూస్తారు. అది మీకు సరిగ్గా సరిపోతుంది. కానీ దాన్ని మీరు కొనకపోతే.. అది మీ జీన్స్ కాదని అర్థం. ఆ తర్వాత వచ్చే వ్యక్తి వాటిని వేసుకొని చూసి, కొనుగోలు చేసుకుంటే అవి ఆ వ్యక్తికే చెందినవి అవుతాయి. ఇది కూడా అంతే.. కరీనా మొదట ఎంసికే అయినా.. అది నాకు రాసి పెట్టి ఉంది కాబట్టే 'కల్ హో నా హో'లో నటించాను" అని చెప్పుకొచ్చింది."

ప్రస్తుతం దీనికి పంబంధించిన వీడియ నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com